# సత్యమైన మనస్సుకి యజమాని రాజీ ..... 15-11-89

ఈరోజు విశ్వంలోని సర్వాత్మలకు ఉపకారి అయిన బాప్‌దాదా తన యొక్క శ్రేష్ట పరోపకారి పిల్లలను చూస్తున్నారు. వర్తమాన సమయంలో అనేక ఆత్మలు ఉపకారం కొరకు కోరికతో ఉన్నారు. స్వ ఉపకారం చేసుకోవాలనే కోరిక కూడా ఉంది కానీ ధైర్యం మరియు శక్తి లేదు. ఆవిధమైన నిర్బల ఆత్మలకు ఉపకారం చేసేటందుకు పరోపకారి పిల్లలైన మీరు నిమిత్తమై ఉన్నారు. పరోపకారి పిల్లలైన మీరు ఆత్మల యొక్క పిలుపు వినిపిస్తుందా లేక స్వ ఉపకారంలోనే బిజీగా ఉన్నారా? విశ్వ రాజ్యాధికారులుగా కేవలం స్వ ఉపకారి అయిన వారు అవ్వరు; పరోపకారి ఆత్మయే విశ్వరాజ్యాధికారిగా కాగలదు. ఉపకారం సత్యమైన మనస్సు ద్వారా జరుగుతుంది. జ్ఞానం చెప్పటం (మనస్సు లేకుండా) అనేది నోటి ద్వారా కూడా జరుగుతుంది. జ్ఞానం చెప్పటం అనేది విశాలబుద్ధి యొక్క విషయం లేక వర్ణన చేసే అభ్యాసం యొక్క విషయం. మనస్సు మరియు బుద్ధి రెండింటిలో తేడా ఉంది. ఎవరైనా ఎవరి స్నేహాన్ని అయినా కావాలనుకుంటే మనస్పూర్వక స్నేహాన్ని కోరుకుంటారు. బాప్‌దాదా యొక్క టైటిల్ – " మనసున్న మనోభిరాముడు". బుద్ధి అనేది మనస్సు కంటే స్థూలమైనది, మనస్సు సూక్ష్మమైనది. మాటలు, లేదా వ్యవహారంలో కూడా సత్యమైన మనస్సుతో సత్యమైన బాబాని స్మృతి చేయండి అని చెప్తారు. అంతేకాని సత్యమైన బుద్ధితో స్మృతి చేయండి అని అనరు. " సత్యమైన మనస్సుకి యజమాని రాజీ" అని కూడా అంటారు కదా! విశాలబుద్ధికి రాజీ అవుతారు అని అనరు. విశాల బుద్ధి అనే విశేషత అవసరమే, ఈ విశేషత ద్వారా జ్ఞానం యొక్క పాయింట్స్‌ని మంచిగా ధారణ చేయవచ్చు. కానీ మనస్సుతో స్మృతి చేసేవారు పాయింట్ అంటే బిందురూపంగా అవుతారు; వారు పాయింట్ రిపీట్ చేస్తారు కానీ పాయింట్ రూపంగా అవ్వడంలో రెండవ నెంబర్ అవుతారు. అప్పుడప్పుడు సహజంగా, అప్పుడప్పుడు కష్టంగా బిందురూపంలో స్థితులవుతారు. కానీ సత్యమైన మనస్సు గల వారు సెకండులో బిందువై బిందురూపి బాబాని స్మృతి చేయగలరు. సత్యమైన మనస్సు గల వారు సత్యమైన యజమానిని రాజీ చేసుకున్న కారణంగా, బాబా యొక్క విశేష ఆశీర్వాదాల ప్రాప్తి కారణంగా స్థూల రూపంలో కొందరి బుద్ధి కొందరితో పోల్చితే అంత విశాలంగా ఉండదు. కానీ సత్యతా శక్తి ద్వారా సమయప్రమాణంగా వారి యొక్క బుద్ధి యుక్తీయుక్తంగా, యదార్ధకార్యం స్వతహాగానే చేస్తుంది. ఎందుకంటే యదార్ధకర్మ, మాట లేక సంకల్పం ఉంటుందో అది బాబా యొక్క ఆశీర్వాదాల కారణంగా డ్రామా అనుసారం సమయప్రమాణంగా వారి బుద్ధికి అదే ప్రేరణ వస్తుంది. ఎందుకంటే బుద్ధిమంతులకి బుద్ధిమంతుడైన బాబాని రాజీ చేసుకున్నారు కనుక. ఎవరైతే భగవంతుని రాజీ చేసుకుంటారో వారు స్వతహాగానే రహస్యయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉంటారు. కనుక పరిశీలించుకోండి – నేను విశాల బుద్ధి ఆధారంగా స్మృతి మరియు సేవలో ముందుకు వెళు తున్నానా లేక సత్యమైన మనస్సు లేదా యదార్ధ బుద్ధితో ముందుకు వెళ్తున్నానా? ఇంతకు ముందు కూడా చెప్పాను కదా – బుద్ధితో సేవ చేసేవారి యొక్క బాణం ఇతరులకి కూడా బుద్ధి వరకే తగులుతుంది. మనస్సు గల వారి బాణం మనస్సు వరకు తగులుతుంది. స్థాపనలో అంటే సేవ యొక్క ఆదిలో చూశారు కదా –మొదటి గ్రూప్ వారు చేసిన సేవలో ఏ విశేషత ఉంది? భాష లేదా ఉపన్యాసం యొక్క విశేషత ఉండేది కాదు. ఈరోజుల్లో అయితే బాగా మంచిగా ఉపన్యసిస్తున్నారు.

Created by Universal Document Converter

మధ్యమధ్యలో కథలు కూడా బాగా చెప్తున్నారు. మొట్టమొదటి గ్రూపు వారికి ఇటువంటి భాష రాదు. కానీ ఏం ఉండేది? సత్యమైన మనస్సుతో చెప్పేవారు. అందువలన మనస్సు యొక్క ధ్వని అనేకులను మనోభిరాముని వారిగా చేయడానికి నిమిత్తమయ్యింది. నోటి యొక్క భాషలో కల్తీ ఉంటుంది. కానీ నయనాల యొక్క భాష ఆత్మికమైనది. అందువలన భాష ఎలా ఉన్నా కానీ ముళ్ళు నుండి పువ్వులుగా అయిపోయారు. మొదటి గ్రూపు వారు చేసిన సేవ యొక్క సఫలత మరియు వర్తమానం సమయం యొక్క వృద్ధి రెండింటినీ పరిశీలిస్తే తేడా కనిపిస్తుంది కదా! ఎక్కువమంది ఆవిధంగా ఉండాలి, రెండవ, మూడవ గ్రూపులో కూడా మనస్సు కలిగిన వారు ఉన్నారు కానీ తక్కువమంది. ఆదిలోని చిక్కుప్రశ్నే ఇప్పటి వరకు నడుస్తుంది. ఆ చిక్కు ప్రశ్న ఏమిటి? నేనెవరు? ఇప్పుడు కూడా బాప్‌దాదా చెప్తున్నారు – మిమ్మల్ని మీరు అడగండి నేనెవరు? చిక్కుప్రశ్నకు (పొడుపు కథ) సమాధానం తెలుస్తుంది కదా! లేక ఇతరులు చెప్తే అప్పుడు సమాధానం చెప్పగలరా? ఇతరులు చెప్పినా కానీ అది కాదు, ఇది అంటారు అందువలన మీకు మీరే చూస్కోండి.

కొంతమంది పిల్లలు తమని తాము పరిశీలించుకుంటున్నారు కానీ పరిశీలించుకునే దృష్టి రెండు విధాలుగా ఉంది. దీనిలో కూడా కొందరు కేవలం విశాల బుద్ధి యొక్క దృష్టి ఆధారంగా పరిశీలించుకుంటున్నారు. వీరికి సోమరితనం అనే కళ్ళజోడు ఉంటుంది దానితో పరిశీలించుకుంటారు అంటే ప్రతి విషయంలో ఇంత చేసాము, ఇంత త్యాగం చేసాము, ఇంత సేవ చేసాము, ఇంత పరివర్తన చేసుకున్నాము... ఇదే చాలా ఎక్కువ, ఈ ఆత్మల కంటే నేను చాలా బాగా ఉన్నాను, ఇంత చేయటం కూడా సహజమేమీ కాదు, ఎంతో కొంత లోపం అనేది ప్రసిద్ధమైన వారిలో కూడా ఉంటుంది, ఆ లెక్కతో చూస్తే నేను బాగానే ఉన్నాను అని ఇలా అనుకోవటమే సోమరితనం యొక్క కళ్ళజోడు పెట్టుకుని పరిశీలించుకోవటం. 2. స్వ ఉన్నతి అనే యదార్ధ కళ్ళజోడుతో పరిశీలించుకోవటం, ఇది సత్యమైన మనస్సు గల వారికి ఉంటుంది. వీరు ఏమి చూస్తారు? మనోభిరాముడైన బాబాకి ఏదైతే సదా ఇష్టమో ఆ సంకల్పం. మాట మరియు కర్మయే చేయాలి అని అనుకుంటారు. యదార్ధ కళ్ళజోడు పెట్టుకున్నవారు బాబాని మరియు స్వయాన్ని మాత్రమే చూసుకుంటారు. ఇతరుల గురించి లేదా మూడవ వారు ఏమి చేస్తున్నారు అనేది వారు చూడరు. నేనే మారాలి అనే సంలగ్నతలోనే సదా ఉంటారు. ఇతరులు మారితే నేను మారతాను అని అనుకోరు. 80% నేను మారతాను వారు కనీసం 20% అయినా మారాలి అని కూడా అనుకోరు. ఇతరులకు సహజంగా ఉండేటందుకు నేను మారి ఉదాహరణ చూపించాలి అని అనుకుంటారు. అందువలనే చేసేవారే అర్జునులు అని అంటారు. అర్జునులు అనగా అలౌకిక జనులు. అటువంటి వారినే యథార్ధ కళ్ళజోడు పెట్టుకున్నవారు లేదా యథార్ధ దృష్టి గల వారు అని అంటారు. మామూలుగా కూడా మానవ జీవితంలో ముఖ్యమైనవి రెండు – 1. మనస్సు 2. బుద్ధి. రెండూ సరిగ్గా ఉండాలి. అదేవిధంగా బ్రాహ్మణ జీవితంలో కూడా విశాల బుద్ధి అవసరం మరియు సత్యమైన మనస్సు కూడా అవసరం. సత్యమైన మనస్సు గల వారికి బుద్ధి అనేది బాబా సహాయంగా అందుతుంది. అందువలన సదా పరిశీలించుకోండి – సత్యమైన మనస్సుతో యజమానిని రాజీ చేసుకున్నానా? లేక కేవలం నా మనస్సుకి లేదా కొద్దిమంది ఆత్మలను మాత్రమే రాజీ చేసుకోలేదు కదా? సత్యమైన యజమాని రాజీ అయిన దానికి చాలా గుర్తులు ఉన్నాయి. దీని గురించి మననం చేసి ఆత్మిక సంభాషణ చేస్కోండి. ఆ తర్వాత బాప్‌దాదా కూడా చెప్తారు.

Created by Universal Document Converter

మంచిది. ఈరోజు టీచర్స్ ముందు కూర్చున్నారు. టీచర్స్ కూడా భాద్యులే. స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన చేయాల్సిందే అని భాద్యత తీసుకున్నారు కదా! చాలా పెద్ద కాంట్రాక్ట్ తీసుకున్నారు కదా! మీరు చనిపోతే ప్రపంచం కూడా చనిపోయినట్లే, మీరు చనిపోకపోతే ప్రపంచం కూడా చనిపోనట్లే అని ప్రజలు అంటూంటారు కదా! అదేవిధంగా స్వ పరివర్తనయే విశ్వపరివర్తన. స్వ పరివర్తన లేకుండా ఏ ఆత్మ గురించి ఎంత శ్రమించినా కానీ పరివర్తన అవ్వదు. సమయానుసారం ఈరోజుల్లో కేవలం వినటం ద్వారా మారటం లేదు, చూడడం ద్వారా మారుతున్నారు. మధువన భూమిలో ఎటువంటి ఆత్మ అయినా ఎందుకు మారిపోతుంది? వినటం అయితే సేవాకేంద్రాల్లో కూడా వింటారు కానీ ఇక్కడికి రావటం వలన స్వయంగా చూస్తారు, చూశారు కనుక మారిపోతారు. బంధనాలలో ఉన్న కొంతమంది మాతల యొక్క భర్తలు కూడా వారిలోని పరివర్తన చూసి మారిపోతారు. జ్ఞానం చెప్పాలని ప్రయత్నిస్తే వారు వినరు కానీ చూడటం ద్వారా ఆ ప్రభావం వారిని కూడా పరివర్తన చేసేస్తుంది. అందువలనే ఈనాటి ప్రపంచ జనులు చూడాలను కుంటున్నారు అని చెప్పాను. అందువలన టీచర్స్ యొక్క విశేష కర్తవ్యం ఇదే. చేసి చూపించాలి అంటే మారి చూపించాలి. అర్ధమైందా?

**సదా స్వరాత్మల పట్ల పరోపకారి ఆత్మలకి, సదా సత్యమైన మనస్సుతో యజమానికి రాజీ అయ్యే ఆత్మలకి, విశాలమైన బుద్ధి మరియు సత్యమైన మనస్సు బేలన్స్ ఉంచునేవారికి, సదా స్వయాన్ని విశ్వపరివర్తనకు నిమిత్తంగా చేసేవారికి, స్వపరివర్తన చేసుకునే శ్రేష్ట ఆత్మలకి, శ్రేష్టసేవాధారిగా భావించి ముందుకు వెళ్ళేవారికి - నలువైపుల ఉన్న విశేషమైన పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు నమస్తే.**

## తనువు, మనస్సు, ధనం మరియు జనం ద్వారా భాగ్యం ...... 19-11-89

ఈరోజు సత్యమైన భగవంతుడు తన యొక్క సత్యమైన కుమారీ కుమారులను చూస్తున్నారు. బాబాని సత్యం అని అంటారు. అందువలనే బాప్‌దాదా ద్వారా స్థాపన అయిన యుగం పేరు కూడా సత్యయుగం. సత్యానికి సదా శ్రేష్ట మహిమ ఉంటుంది. సత్యమైన తండ్రి ద్వారా సత్యనారాయణునిగా అయ్యేటందుకు సత్య కథను వింటున్నారు. ఇటువంటి సత్యమైన భగవంతుడు తన పిల్లలను చూస్తున్నారు - ఎంతమంది పిల్లలు సత్యమైన భగవంతుడిని రాజీ చేసుకున్నారు? సత్యమైన భగవంతునికి అన్నింటికంటే పెద్ద విశేషత - దాత, విధాత, వరదాత. రాజీ చేసుకున్న పిల్లల గుర్తు - సదా దాత వారికి రాజీ కనుక అటువంటి ఆత్మలు స్వయాన్ని జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, గుణాల ఖజానా ఇలా ఖజానాలన్నింటితో సంపన్నంగా అనుభవం చేసుకుంటారు. ఎప్పుడూ కూడా స్వయాన్ని ఖాళీగా భావించరు. ఏ గుణం లేదా శక్తి లేదా జ్ఞాన యొక్క గుహ్య రహస్యం నుండి వంచితంగా ఉండరు. గుణాలలో లేదా శక్తులలో శాతం ఉండవచ్చు కానీ ఏ గుణం లేదా శక్తి లేకపోవటం అనేది ఉండదు. సమయానుసారం కొంతమంది పిల్లలు అంటారు - నాలో మిగతా శక్తులన్నీ ఉన్నాయి కానీ ఈ శక్తి లేదా గుణం లేదు అని; కానీ వీరికి లేదు అనే మాట నిషేదం. దాత యొక్క పిల్లలు అంతటి ధనవంతులుగా ఉంటారు. అంటే సంపన్నంగా లేదా

Created by Universal Document Converter